Volume VI - Issue IX
Sep 2023

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



## ప్రజ్వలించు

సంపాదకీయం

# ప్రజ్వలించు

ఒకప్పుడు దయ్యాలచే పీడింపబడి, విడుదల పొందిన తర్వాత యేసుతోనూ, ఆయన శిష్యులతోనూ ప్రయాణించిన స్త్రీలలో ఆమె ఒకరు. ఆమె వాళ్ళ అవసరాలు తీర్చడానికి తన డబ్బును ఉదారంగా ఖర్చుపెట్టేది. యేసు పరిచర్య ముగిసే వరకు ఆయన్ని వెంబడించడమే కాకుండా ఆయన బోధల ప్రకారం ఆమె జీవించింది. ఆయన సిలువ వేయబడినప్పుడు దగ్గర ఉండి, యేసు పునరుత్థానుడైన తర్వాత ఆయన్ని చూసిన మొట్ట మొదటి స్త్రీ. ఆమే మగ్దలేనే మరియ.

క్రీస్తు కొరకు 'ప్రజ్వలించడం' అంటే ఆయన పట్ల గాఢమైన ప్రేమను కలిగియుండడం, ఎన్ని ఇబ్బందులున్నా ఆయనను వెంబడించడం, ఆయన గురించి మరింత తెలుసుకోవడం, త్యాగపూరిత జీవితాన్ని జీవిస్తూ, ఆయన పనిని చేయడం, ఇతరులతో ఆయన ప్రేమను పంచుకోవడం. క్రీస్తుకు కొరకు ప్రజ్వలించడం ప్రతి విశ్వాసి పిలుపు, బాధ్యత. యేసుపట్ల మనకు ప్రేమ, ఆసక్తి ఉన్నప్పుడు మనం చేసే ప్రతి పనిలో ఆయన కొరకు ప్రజ్వలించాలనే ఆశ కన్పిస్తుంది.

నేటి విశ్వాసులు వారు ఆశించినంతగా దేవుని కొరకు ప్రజ్వలించడం లేదు. వేగంగా మారుతున్న సామాజిక పోకడలు తరచుగా విశ్వాసులను దేవుని కొరకు ప్రజ్వలించ కుండ చేస్తున్నాయి. కానీ, బాహ్య ప్రభావాలు ఒక విశ్వాసిని ప్రజ్వలించకుండ తాత్కాలికంగా చేసిప్పటికీ, ఆత్మపరిశీలన చేసుకొని తిరిగి దేవునితో సంబంధాన్ని పునరుద్ధరించుకుంటే మగ్దలేనే మరియ లాగా దేవుని కొరకు ప్రజ్వలించడం జీవితాంతం నేర్చుకోవచ్చు.

మొదటిది, మగ్దలేనే మరియ జీవితంలా మన జీవితాల్లో విమోచన కార్యం చాలా ముఖ్యమైనది. గతంలో ఆమె ఏడు దెయ్యాలచే పీడించబడినట్లు సువార్తలలో చూస్తాం. కానీ ఆమె యేసును కలిసిన తర్వాత, ఆమెలో సమూలమైన మార్పు వచ్చింది. ఆమె జీవితం మారింది. దేవుడు మనల్ని కూడా పాపం, శాపం నుంచి విడుదల ఇచ్చాడు. ఇప్పుడు మనం క్రీస్తులో నూతన సృష్టి, పాతవి గతించి నూతన జీవితాన్ని పొందుకొన్నాం (2 కొరింథీ 5:17). ఇటువంటి నూతన జీవితాలతో దేవుని కొరకు ప్రజ్వలించేందుకు విశ్వాసంతో ముందుకు సాగాలి.

రెండవది, మగ్దలేనే మరియ జీవితం అచంచలమైన విధేయతకు, ధైర్యానికి ఉదాహరణ. యేసు సిలువ వేయబడినప్పుడు, చాలా మంది శిష్యులు భయంతో పారిపోయారు. కానీ ఆమె సిలువకు దగ్గరే ఉంది. ఆమె అచంచలమైన విధేయత, ధైర్యం ప్రతికూల పరిస్థితుల్లో కూడా దృఢంగా నిలబడటం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తుంది. ఎన్ని సవాళ్ళు, ప్రతికూలతలు వచ్చినా దేవుని కొరకు ప్రజ్వలించే ధైర్యముండాలి.

మూడవది, మగ్దలేనే మరియకు యేసు పట్ల ఆమెకున్న ప్రగాఢమైన ప్రేమ, అంత దు:ఖంలో కూడా, ఆయన మరణానంతరం ఆయన సమాధిని సందర్శించేలా చేసింది. ఈ ప్రేమే ఆమెను పునరుత్థానానికి మొదటి సాక్షిగా చేసింది. పునరుత్థానుడైన క్రీస్తును చూడడం ఒక అద్భుతం. ప్రేమ మన లోతైన బాధలను, భయాలను అధిగమించి, మన జీవితాలను దేవుని కొరకు ప్రజ్వలించేలా మార్చి, దైవిక ప్రత్యక్షతకు దారి తీస్తుంది.

ఇంకా, మగ్దలేనే మరియ మనకు పట్టుదల యొక్క ప్రాముఖ్యతను బోధిస్తుంది. ఆమె కాలంలో ఎన్నో సవాళ్ళు, సామాజిక నిబంధనలు ఉన్నప్పటికీ ధైర్యంగా యేసును వెంబడించింది. స్త్రీలను తక్కువగా చూసే ఆ సమాజంలో, ఆమె యేసు పరిచర్యలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించి, పునరుత్థాన సువార్తను అందించింది. అడ్డంకులు ఉన్నప్పటికీ, ఆమె పట్టుదల మన పిలుపును కొనసాగించమని ప్రోత్సహిస్తుంది. లింగ లేదా సామాజిక హోదాతో సంబంధం లేకుండా దేవుడు తన ఉద్దేశ్యాల నేరవేర్పుకు మనలను వాడుకుంటాడని నమ్మితే గొప్పగా ప్రజ్వలించగలం.

మగ్దలేనే మరియ జీవితం మనకు వినయంతో నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తుంది. యేసుతో ఆమెకు సన్నిహిత సహవాసం ఉన్నప్పటికీ, ఆమె ఎప్పుడూ తనను తాను ఇతరుల కంటే ఎక్కువగా ఎంచుకోలేదు లేదా గుర్తింపు కోరలేదు. బదులుగా, ఆమె వినయంగా సేవచేసింది, నేర్చుకోవడానికి, విశ్వాసంలో ఎదగడానికి ఇష్టపడింది. మరియ లాగా ప్రజ్వలించాలంటే, మనం ఎల్లప్పుడూ వినయంగా దేవుని నుంచి, ఇతరులు, మన స్వంత అనుభవాల నుంచి ఆత్మీయ పాఠాలను, విలువలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి.

మగ్దలేనే మరియ అద్భుతమైన జీవితం విమోచన శక్తి, విధేయత మరియు ధైర్యం, ప్రేమ, పట్టుదల, వినయం యొక్క ప్రాముఖ్యతకు నిదర్శనం. ఆమెలా మనం కూడా సామాజిక అసమానతలు, పరిస్థితులతో సంబంధం లేకుండా ఈ విలువైన పాఠాలను మన జీవితంలో అన్వయించుకుంటే, మనం కూడా దేవుని కోసం ప్రజ్వలించగలం.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

విద్యార్థి వెలుగు
UESI
తెలంగాణ

Volume VI - Issue IX, Sep 2023
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

క్రీస్తు కొరకు ప్రజ్వలించు 4
ఇంద్రియాలను ప్రజ్వలింప జేద్దాం! 7
ఆత్మ విశ్వాస లోపాన్ని అధిగమించి... 11
సెసిల్ ఎర్లే టిండేల్ బిస్కో 13
Open Home 17

**EDITORIAL BOARD**

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt.Dept.Sec.: Mr.V Rajendra Prasad, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

**UESI-TS Account Details**

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

**VV & LITERATURE Account Details**

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 8985482388
Note:This account is only for VV & Literature purchases

**THEMES**

**OCTOBER - ONE 2 ONE**
**NOVEMBER - FELLOWSHIP**

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

UESI-TS
VIDYARTHI VELUGU EDITORIAL BOARD
WISHES
STUDENTS, GRADUATES & STAFF

**UESI FORMATION DAY**



**నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు**

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)
విద్యార్థులకు - రూ. 150/-
గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-

SCAN THE QR CODE TO SUBSCRIBE
VIDYARTHI VELUGU MAGAZINE



# క్రీస్తు కొరకు ప్రజ్వలించు

క్రీస్తు కోసం 'ప్రజ్వలించడం' అంటే ఏదో యాదృచ్ఛికంగా పనులు చేయడం లేదా మతపరంగా చేయవలసిన పనుల జాబితాను పూర్తి చేయడం కాదు. ఇది అభిరుచి, ఉద్దేశ్యం, ఉత్సాహంతో దేవుని కోసం జీవించాలనే పిలుపును అంగీకరించి ప్రజ్వలించడం. ఇంకా క్రీస్తు ప్రేమతో వెలిగింపబడి, ఆ ప్రేమ మన జీవితంలోని ప్రతి కోణానికి విస్తరించేలా చేయడం.

క్రీస్తు కోసం ప్రజ్వలించడం మన జీవితాలకు ఐచ్ఛికం కాదు. అది చాలా ముఖ్యమైనది, ఎందుకంటే "నేనే మార్గమును, సత్యమును, జీవమును" (యోహాను 14:6) అని యేసు స్వయంగా చెప్పాడు. మనం ఆయనను అనుసరించాలని మరియు ఆయనను మన జీవితానికి కేంద్రంగా చేసుకోవాలని అనుకున్నప్పుడు మన ప్రాధాన్యతలు మారతాయి, మన దృక్పథం మారుతుంది. అంతేకాకుండా, ఆయనలో నిజమైన సంతృప్తి, అర్థాన్ని మనం కనుగొంటాము. క్రీస్తు కొరకు ప్రజ్వలిస్తూ జీవించడం,

నిత్యత్వంలో గడపబోయే జీవితానికి కీలకం మాత్రమే కాదు ఇక్కడ భూమిపై సంతృప్తికరమైన, అర్థవంతమైన జీవితాన్ని జీవించడానికి కూడా కీలకమైనది.

క్రీస్తు కొరకు ప్రజ్వలించడానికి సహాయపడే కొన్ని అంశాలను చూద్దాం.

### 1. దైవిక హృదయాన్ని కలిగియుండాలి

క్రీస్తు కొరకు జ్వలించే జీవితాన్ని గడపడానికి, మనం మొదట దైవిక హృదయాన్ని కలిగి యుండాలి. అన్నింటికంటే ఎక్కువగా దేవుని ప్రేమించాలి. అంటే మన కోరికలు, ప్రణాళికలు మరియు ఆశయాలను దేవునికి అప్పగించడం మరియు ఆయన ప్రేమను మన హృదయాల్లోకి తీసుకురావాలి. దైవిక హృదయాన్ని పెంపొందించుకోవడానికి ప్రతిరోజూ దేవుని విశ్వసనీయతను గుర్తు చేసుకోవడం, ఆయన సన్నిధిలో సమయం గడపడం మరియు ఆయనను బాగా తెలుసుకోవడం అవసరం.

మన బిజీ లైఫ్‌లో, దేవునితో మనకున్న సంబంధాన్ని మనం సులభంగా నిర్లక్ష్యం చేస్తాం. అయితే, మనం నిజంగా క్రీస్తు కొరకు ప్రజ్వలించాలనుకుంటే, ఆయనతో సహవాసం చేయడానికి ప్రతిరోజు కొంత సమయాన్ని వెచ్చించాలి. ఇది ప్రార్థన, బైబిల్ పఠనం, లేదా క్వయిట్ టైమ్‌లో ఆయన సన్నిధిలో కూర్చుని ఆయన స్వరాన్ని వినడం ద్వారా చేయవచ్చు.

ప్రార్థన మరియు వాక్యధ్యానం దేవునితో సన్నిహిత సంబంధాన్ని పెంపొందించుకోవడంలో కీలకమైన అంశాలు. ప్రార్థన దేవునితో కనెక్ట్ అవ్వడానికి, మన హృదయాలను కుమ్మరించడానికి, మన ఆనందాలను, కష్టాలను పంచుకోవడానికి మరియు ఆయన జ్ఞానం, నడిపింపు కోరడానికి దోహద పడుతుంది. మరోవైపు, వాక్య ధ్యానం దేవుని స్వరాన్ని వినడానికి మనకు సహాయం చేస్తుంది. ప్రార్థన మరియు వాక్య ధ్యానం ద్వారా మనం దేవునితో మన సాన్నిహిత్యాన్ని మరింతగా పెంచుకుంటాము మరియు ఆయన గురించిన లోతైన అనుభవాన్ని కలిగియుంటాం.

### 2. గొప్ప ఆజ్ఞ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి

క్రీస్తు అనుచరులుగా, రక్షణకు సంబంధించిన శుభవార్తను ఇతరులతో పంచుకోవడానికి మనం పిలువబడ్డాం. యేసు స్వయంగా ఇచ్చిన గొప్ప ఆజ్ఞ, "మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులను" గా చేయమని చెబుతుంది (మత్తయి 28:19–20). ఈ ఆజ్ఞ యొక్క ప్రాముఖ్యతను మనం అర్థం చేసుకున్నప్పుడు, ఇతరులను క్రీస్తు వైపుకు ఆకర్షించే విధంగా మన జీవితాలను గడపాలని మనం అర్థం చేసుకుంటాం.

మన విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడానికి భయమనిపించవచ్చు, కానీ వారిలో క్రీస్తు ప్రేమాగ్నిని మండించడానికి ఇది చాలా అవసరం. ప్రార్థన ద్వారా, దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా మరియు పరిశుద్ధాత్మ నడిపింపు కోసం సిద్ధపడినప్పుడు, మనం ధైర్యంగా దేవుని ప్రేమను పంచుకోవచ్చు.

మనం సువార్తను పంచుకోవడానికి మాత్రమే కాదు, శిష్యులను చేయడానికి మనం పిలువ బడ్డాము. ఇది ఇతరుల జీవితాలలో పెట్టుబడి పెట్టడం, వారికి సేవ చేయడం మరియు వారు విశ్వాసంలో వృద్ధి చెందడానికి సహాయం చేయడం. తోటి విశ్వాసులతో కలిసి నడవడం ద్వారా మనం వారికి మార్గదర్శకత్వం, మద్దతు మరియు బాధ్యతను అందించ గలము. మనం ఇతరులను క్రీస్తు కొరకు గెలవడం ద్వారా, మనం మన విశ్వాసాన్ని మరింతగా పెంచుకోవడమే కాకుండా, క్రీస్తు కొరకు గెలిచిన వారిలో కూడా భక్తి జ్వాలలను వెలిగించడంలో సహాయపడతాము.

### 3. సేవ హృదయాన్ని కలిగియుండాలి

యేసు క్రీస్తు ఎంత దయగలవాడో మీరు ఎప్పుడైనా గమనించారా? ఆయన కేవలం అద్భుతాలు చేయడమే కాకుండా, ప్రజల పట్ల నిజంగా శ్రద్ధ వహించాడు. కాబట్టి, మనం క్రీస్తు కోసం ప్రకాశించే జీవితాన్ని పెంపొందించుకోవాల నుకుంటే, ఇతరుల పట్ల ప్రేమ, కరుణను చూపించాలి.

“ ప్రేమతో చేసిన ప్రతి చిన్న పని. దయతో మాట్లాడే ప్రతి పదం శాశ్వతమైన వారసత్వాన్ని మిగిల్చే సామర్థ్యాన్ని కలిగియున్నాయని ఎరిగితే ప్రతి రోజు ఆయన కొరకు ప్రజ్వలించగలం.

రక్షింపబడిన మనందరికీ దేవుడు తలాంతులను ప్రసాదించాడు. ఈ తలాంతులు పరిశుద్ధాత్మ ద్వారా మనకు అందించబడిన ప్రత్యేక సామర్థ్యాలు, వీటిని మనం ఇతరుల ప్రయోజనం కోసం ఉపయోగించ వచ్చు. కాబట్టి, “నాకు ప్రత్యేక ప్రతిభ ఏమి లేదు” అని ఆలోచిస్తూ కూర్చోక, దేవుడు మనకిచ్చిన తలాంతులను గ్రహించి మనకు లభించిన ప్రేమతో ఇతరులకు సేవ చేయడం ప్రారంభిద్దాం!

**4. సవాళ్లను అధిగమించి విశ్వాసంలో నిలబడాలి**

క్రైస్తవ విశ్వాస ప్రయాణంలో మన విశ్వాసాన్ని కదిలించే సవాళ్లు, సందేహాలు మరియు బలహీన క్షణాలను మనం ఎదుర్కొంటాము. మనకు ఎదురయ్యే ఏ అడ్డంకి అయినా మనం సేవించే దేవుని కంటే పెద్దది కాదు. కాబట్టి, ఈ అడ్డంకుల ను గుర్తించి, వాటిని ఎదుర్కొని, మన విశ్వాస ప్రయాణంలో ముందుకు సాగాలి.

సవాళ్ళు, కష్టాలు జీవితంలో ఒక భాగం. ఈ కిష్ల సమయంలోనే మనం దేవుని బలంపై ఆధారపడడం, ఆయన వాగ్దానాలపై నమ్మకం ఉంచడం నేర్చుకుంటాం. కాబట్టి నిరాశ చెందక విశ్వాసాన్ని అంటిపెట్టుకుని ముందుకు సాగాలి.

ఒకవేళ మనకు అర్థకాకపోయినా, దేవుడు తన వాగ్దానాలను నిలబెట్టుకునే విషయంలో మాట తప్పడు. కాబట్టి, నిరాశ, నిస్పృహకి గురైనప్పుడు, ఆయన వాక్యం వైపు తిరిగి ఆయన తన పిల్లల మై మనకు చేసిన వాగ్దానాలను ధ్యానించాలి. ఈ వాగ్దానాలు సవాళ్ళలను, కష్టాలను అధిగమించి విశ్వాసంలో కొనసాగడానికి ఆశను, పట్టుదలను మనలో రగిలిస్తాయి అనడంలో సందేహంలేదు.

**5. సహవాసాన్ని అంటిపెట్టుకుని యుండాలి**

మనం జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం కంటే, ముఖ్యంగా క్రీస్తు అనుచరులుగా. మన ఆత్మీయ ఎదుగుదలకు, శ్రేయస్సుకు సహవాసం చాలా అవసరం. అంతేకాకుండా, మనల్ని పైకి లేపడానికి, సవాలు చేయడానికి మరియు మనల్ని జవాబుదారీగా ఉంచడానికి, ప్రోత్సహించ డానికి తోటి విశ్వాసుల అవసరం ఎంతో మనకుంది.

ఏదో ఒకరోజు, మనం వృద్ధాప్యానికి చేరి, మన జీవితాలను తిరిగి చూసుకున్నప్పుడు, “నేను ఎలాంటి వారసత్వాన్ని వదిలి వెళ్ళుతున్నాను?” సహవాసంలో ఇతరులపై ఎంతగా మన జీవితం ప్రభావం చూపించింది మరియు దేవుని రాజ్య వ్యాప్తి కోసం చేసిన కృషి మనకు సంతృప్తి నివ్వాలి. కాబట్టి, ప్రేమతో చేసిన ప్రతి చిన్న పని. దయతో మాట్లాడే ప్రతి పదం శాశ్వతమైన వారసత్వాన్ని మిగిల్చే సామర్థ్యాన్ని కలిగియున్నాయని ఎరిగితే ప్రతి రోజు ఆయన కొరకు ప్రజ్వలించగలం.

**ముగింపు**

క్రైస్తవునిగా ప్రజ్వలించడానికి ప్రార్థన, వాక్యధ్యానం, గొప్ప ఆజ్ఞ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం, సేవా దృక్పథం మరియు తోటి విశ్వాసులతో సహవాసం అవసరం. ఇవి మన జీవితాన్ని దేవుని అద్భుతమైన కృపకు నిదర్శనంగా మార్చి మన విశ్వాసమును నిప్పులా వ్యాపించేలా చేస్తాయి. అప్పుడు మన చుట్టూ ఉన్నవారు మన ప్రేమ యొక్క వెచ్చదనం, నిరీక్షణ యొక్క ప్రకాశానికి ఆకర్షితులవుతారు. ఇది ఆయనతో సంబంధాన్ని కలిగియుండడానికి ప్రేరేపిస్తుంది. అంతేకాకుండా, మనం ఎక్కడ ఉన్నా, మరియు ఎక్కడికి వెళ్లినా, దేవుని ప్రేమను చూపిస్తూ ఈ చీకటి లోకంలో ప్రజ్వలిస్తాము.

– కె. జాన్ భూషణం



# ఇంద్రియాలను ప్రజ్వలింప జేద్దాం!

మూడు తెలివైన కోతుల శిల్పాలను మీరు ఎప్పుడైనా చూశారా? "చెడు చూడవద్దు, చెడు వినవద్దు, చెడు మాట్లాడవద్దు." అనే విషయాన్ని తెలియజేస్తాయి. ఈ శిల్పాలు మనల్ని, మన ఇంద్రియాలను కాపాడు కోవాలని గుర్తు చేస్తాయి.



ఈ సామెత భారతదేశంలోని ప్రముఖ వ్యక్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ చెప్పాడని మీకు తెలుసు? కానీ అంతకుముందు, 2500 సంవత్సరాల క్రితం, క్రీస్తు పూర్వం 780 మరియు 700ల మధ్య యెషయా ప్రభువునుండి అటువంటి అర్థవంతమైన మరియు స్పష్టమైన మాటలను పొందాడు. అవి మనం శాంతి, పవిత్రతతో జీవించడాన్ని తెలియజేస్తాయి.

### ఇంద్రియాలను తెలివిగా ఉపయోగించడం

మనం మన ఇంద్రియాలను తెలివిగా, పరిశుద్ధంగా ఉపయోగించాలని దేవుడు కోరుకుంటున్నాడు. బైబిల్ నుండి కొన్ని సూచనలు గమనిద్దాం:

### 1. కళ్ళు: ప్రపంచానికి విండో

సగటు మానవ కన్ను 10 మిలియన్ల విభిన్న రంగులను గుర్తించగలదని మీకు తెలుసా? అదనంగా, మన కళ్ళు రోజుకు 20,000 నుండి 30,000 సార్లు రెప్పపాటు చేస్తాయి. గర్భం దాల్చిన రెండు వారాలకే కళ్ళు అభివృద్ధి చెందుతాయి. మనం మన మెదడుతో చూస్తాం, కళ్ళను అద్దంలాగా ఉపయోగిస్తాం. ఎందుకంటే, అంధులు కూడా కలలను చూడగలరు. దేవుడు

మన కళ్లను ఒక ప్రత్యేక రీతిలో సృష్టించాడు, కాబట్టి మనం దైవిక విషయాలను చూడటానికి ఆ కళ్ళను ఉపయోగించాలి. మనం చూడకూడని వాటిని చూడకూడదని బైబిల్ మనకు బోధిస్తుంది (యోబు 31:1). బదులుగా, మనం మంచి, పవిత్రమైన విషయాలపై దృష్టి పెట్టాలి.

కామపూరితమైన కళ్ళను కలిగియుండకుండ ఉండడానికి సాధన చేయాలి. అమ్మాయిలు, మహిళల పట్ల అవాంఛిత చూపులను మరియు ప్రధానంగా మొబైల్ ద్వారా అవాంఛిత దృశ్యాలను చూడకుండా నివారించాలి. వాక్యాన్ని చదవడం మరియు అందులోని సత్యాలను నేర్చుకుని గుర్తుంచుకోవాలి. సామెతలు 4:25, సరైన మార్గంలో ఉండడం మరియు మన దృష్టిని వేరే వాటిపై మళ్ళించకుండ ఉండడం గురించి మాట్లాడుతుంది. అలాగే, కీర్తన 119:37 జీవితంలో పవిత్రమైన విషయాలపై దృష్టి పెట్టడం గురించి మాట్లాడుతుంది. కాబట్టి, గొప్ప విషయాలను చూడ గలుగునట్లు మరియు పైనున్న విషయాలపై దృష్టి పెట్టగలుగునట్లు ప్రభువు యొక్క సహాయాన్ని కోరదాం (కీర్తన 119:18).

### 2. ముక్కు: సువాసనలకు గేట్‌వే

మన ముక్కుకు, మన మెమరీ సెంటర్‌కి కనెక్ట్ చేయబడిందని మీకు తెలుసా? అంటే కొన్ని వాసనలు జ్ఞాపకాలను, భావోద్వేగాలను ప్రేరేపించగలవు. ఎప్పుడైనా మీరు పీల్చిన వాసన, ఒక ప్రత్యేకమైన క్షణాన్ని మీకు తక్షణమే గుర్తుచేసినట్టుగా భావించారా? ఎందుకంటే, ముక్కుకు జ్ఞాపకాలను తిరిగి తెచ్చే శక్తి ఉంది.

ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయం ఉంది. ముక్కు కేవలం వాసన చూడడానికే కాదు, శ్వాస తీసు కోవడానికి కూడా ఉపయోగపడుతుంది. ముక్కు ద్వారా శ్వాస తీసుకున్నప్పుడు, ఆక్సిజన్‌ను తీసుకుంటాం. ఇది మన శరీరం సరిగ్గా పనిచేయడానికి సహాయ పడుతుంది. ఆక్సిజన్ తీసుకోకుండా, మనం మనుగడ సాగించలేం.

ముక్కు ఆక్సిజన్‌తో ఊపిరి పీల్చుకోవాడాన్ని గుర్తు చేసినట్లే, ఆత్మీయ జీవితానికి కొనసాగించడానికి పరిశుద్ధాత్మతో అనుసంధానమై ఉండడం యొక్క ప్రాముఖ్యతను సూచిస్తూ, జీవవాయువు మానవులలో ఊదబడిందని బైబిల్ చెబుతుంది.

కాబట్టి, మనం పరిశుద్ధాత్మతో ఎలా కనెక్ట్ అవ్వగలం? ఇది ఒక రిఫ్రెషింగ్ డ్రింక్ తాగడం లాంటిది. వాక్యాన్ని చదవడం, ప్రార్థనలో సమయం గడపడం ద్వారా నిరంతరం పరిశుద్ధాత్మతో నింపబడవచ్చు. ఇది ఆత్మీయంగా ఎదగడానికి, దేవునితో కనెక్ట్ అవ్వడానికి మీకు సహాయం చేస్తుంది.

ముక్కు ఆహ్లాదకరమైన సువాసనలను గుర్తించగలిగినట్లుగా, విషపూరితమైన, హానికరమైన వాయువులను కూడా గుర్తించగలదు. CO2 వంటి హానికరమైన వాయువులను పీల్చుకోకూడదనుకున్నట్లే, ఆత్మీయంగా హానిని కలిగించే వాటికి దూరంగా ఉండడానికి జాగ్రత్త వహించాలి.

యేసును తమ రక్షకునిగా ఇంకా అంగీకరించని వ్యక్తులను మనం కలసినప్పుడు, వారి ఆత్మీయ స్థితి ఆందోళనకరంగా ఉంటుంది. చచ్చిన స్థితి నుండి వచ్చే "దుర్వాసన" కు దూరంగా ఉండకుండా, దానిని సువార్తతో దేవునికి సువాసనగా మారుద్దాం.

### 3. చెవులు: వినడం మరియు రక్షించడం

చెవులు సెల్ఫ్ క్లీనింగ్ చేసుకుంటాయని మీకు తెలుసా? కాబట్టి, వాటిని మానసికంగా, ఆత్మీయంగా కూడా శుభ్రం చేయాలి. అలాగే, చెవులు ఎప్పుడూ నిద్రపోనట్లే మనం కూడా వాక్యాన్ని వినునప్పుడెల్లా నిర్లక్ష్యం చేయక, చెడును వినకుండునట్లు మెలుకువగా ఉండడం ముఖ్యం.

మానవ చెవి లోపల మొత్తం శరీరంలో కంటే అత్యంత గట్టి ఎముక ఉంటుంది. చెవిని రక్షించడమే దాని పని. ఈ ఎముక వలె, మనలను చెడు విషయాలనుండి ఆత్మీయంగా హానికలిగించే వాటి నుండి రక్షించుకోవాలి. దీనికి చేయవలసింది ఏమిటంటే, మన మనసును, ఆత్మను రక్షించగల లేఖనాలను వినాలి. మనం దేవుని వాక్యాన్ని

విన్నప్పుడు, చెడు ప్రభావాలకు లోనుకాకుండా మన చెవులకు కవచం ఇచ్చినట్లుగా ఉంటుంది.

బైబిల్‌లో, "ఓ ఇశ్రాయేలు వినుము" అ మాటలను చూస్తాం. దాని అర్థం ఏమిటంటే, "చెవులు సృష్టికర్త మాటలకు మొగ్గు చూపాలని". అలాగే చెవులతో విన్నవాటిపై శ్రద్ధ వహించాలని తెలియజేస్తుంది (యోబు 12:11). చెవులు దేవుడు ప్రసాదించిన అపురూపమైన బహుమతులు కాబట్టి వాటిని భౌతికంగా మరియు ఆత్మీయంగా పరి శుద్ధంగా ఉండునట్లు కాపాడుకోవాలి.

### 4. నాలుక: పదాల శక్తి

నాలుక కేవలం ఒక నిమిషంలో 90 పదాల వరకు మాట్లాడడంలో సహాయపడే గొప్ప సాధనం! ఉప్పు, పులుపు, చేదు, తీపి మరియు కారం లాంటి ఐదు విభిన్న రుచులను నాలుక గ్రహించగలదని మీకు తెలుసా? అయితే, ఈ నాలుకను సువార్తను వ్యాప్తి చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. శరీరంలో అత్యంత దృఢమైన కండరమే కాకుండా నాలుక కదలడానికి అనువుగా ఉంటుంది. నాలుకను ఇతరులను నిర్మించడానికి లేదా నొప్పించడానికి కూడా ఉపయోగించవచ్చు. వేలిముద్రల మాదిరిగానే, ప్రతి ఒక్కరి నాలుక ప్రత్యేకంగా ఉంటుంది. కాబట్టి, దేవుని గురించి ప్రత్యేకంగా చెప్పడానికి మీ ప్రత్యేకమైన నాలుకను ఎందుకు ఉపయోగించ కూడదు? శాంతియుతంగా మాట్లాడడానికి మరి యు ఇతరులతో వాక్యాన్ని పంచుకోవడానికి మన నాలుకను ఉపయోగించడానికి సాధన చేద్దాం. జిహ్వ రుచులకు మన నాలుక బానిస కాకుండా, క్షేమాన్ని కోరుకునే ఆరోగ్యకరమైన పదాలను వాడేలా మన నాలుకకు శిక్షణ ఇద్దాం. అలాగే, నిరాశకు గురైన వారితో జీవితాన్ని గురించి మంచి మాటల ను మాట్లాడటానికి మరియు మనం ఆరాధించే దేవుడిని స్తుతించడానికి ఎల్లప్పుడు మన నాలుకను ఉపయోగిద్దాం (కీర్తన 119:172).

### 5. చర్మం: మీ రక్షణ కవచం

ఒక చదరపు అంగుళం చర్మంలో దాదాపు 19 మిలియన్ కణాలు మరియు 300 వరకు చెమట గ్రంథులు ఉంటాయి. చర్మం మూడు పొరలతో తయారై శరీరానికి రక్షణ కవచంగా పనిచేస్తుంది. చర్మం ప్రతి 28 రోజులకు ఒకసారి పునరుద్ధరించబడుతుండడం వలన మన శరీరం శాశ్వతం కాదని చూపిస్తుంది. అలాగే, చర్మం దాదాపు 10,000 రకాల బ్యాక్టీరియాలకు నిలయమని మీకు తెలుసా? ఇది నిజం! మన చర్మం మంచి, చెడు రెండింటికి నిలయం. అయితే, మోషే దేవుని యెదుట నిలిచిన తర్వాత అతని ముఖం ప్రకాశించినట్లు మన చర్మం లోకము ఎదుట ప్రకాశించేలా చూసుకుందాం (నిర్గ 34:29-30).

### ముగింపు

అంతరాయాలు, శోధనలతో నిండిన ఈ ప్రపంచంలో దేవుడు మనకిచ్చిన ఇంద్రియాల ను తెలివిగా ఉపయోగించాలి. చెవిటివారు వినగలరని, గుడ్డివారు చూడగలరని బైబిల్ చెబుతోంది (యెషయా 29:18). కాబట్టి, మనం మన ఇంద్రియాలను ఎలా ఉపయోగించాలో మరి యు మన శరీరాలతో దేవుని ఎలా ఘనపరచాలో ఆలోచించాలి.

ఎఫెసీ 5:15లో, అపొస్తలుడైన పౌలు, మనం జీవిస్తున్న దుష్టకాలం గురించి మనల్ని హెచ్చరించాడు. మన చుట్టూ ఉన్న గందరగోళం, అనైతికతలో చిక్కుకుపోతాం, అయితే ఈ ప్రపంచానికి అనుగుణంగా ఉండాలనే ప్రలోభాన్ని మనం ప్రతిఘటించాలి. బదులుగా, మన ఇంద్రియాలను తెలివిగా ఉపయోగించాలి మరియు మనం చూసే, వినే, స్పర్శించే, రుచి మరి యు వాసన గురించి ఆయనకు లెక్క అప్పజెప్పవల సిన వారమైయున్నాం (ప్రసంగి 11:9-10). మన దేహం సజీవుడైన దేవునికి ఆలయం (1 కొరింథీ 6:19). కాబట్టి, మన శరీరాలతో దేవుణ్ణి గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది. అంటే మన ఇంద్రియాలను దేవుని బోధలు మరియు విలువలకు అనుగుణమైన మార్గాల్లో ఉపయోగిస్తూ ప్రజ్వలిద్దాం.

– **శ్రీనివాస్,** స్టాఫ్, సంగారెడ్డి




## జూలై '23 పజిల్ - యోనా గ్రంథము (3 - 4 అధ్యాయాలు)

**అడ్డం**

5.యాకోబు సంతతికి 6.సోదా చూడబడును 7.సీయోను కొండ 9.రాజ్యము 10.హృదయపు గర్వము 13.యెహోవా 14.దూత 16.ఆపద్దినమున

**నిలువు**

1.నెత్తి మీదికి 2.తృణీకరింపబడుదువు 3.కొండ సందులలో 4.యెరూషలేము 6.ఎదోమును 8.యోసేపు సంతతివారు 11.దక్షిణ దిక్కున 13.యెహోవా దినము 15.సారెపతు

**విజేతలు :**

1.వై.సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి 2.పి.రాణి జగదీష్, మిర్యాలగూడ 3.ఆర్. స్నేహలత, ఖమ్మం 4.అనిత గురునాథం, నల్గొండ 5.వినోద నాగిరెడ్డి, సంగారెడ్డి



# ఆత్మవిశ్వాస లోపాన్ని అధిగమించి...

ఇది నా వల్ల కాదు... శక్తికి మించిందని మీకు ఎప్పుడైనా అనిపించిందా? ఇలా ఆలోచించింది మీరొక్కరే కాదు! బైబిలులో దేవుడు ఇశ్రయేలీయులకు వాగ్దానం చేయబడిన కనాను దేశాన్ని వేగు చూడడానికి వెళ్లిన మనుష్యులు కూడా దానిని స్వాధీనం చేసుకోవడం అసాధ్యమని భావించారు. కనాను ప్రజలతో పోలిస్తే వారు తమను తాము మిడతలుగా పోల్చుకున్నారు (సంఖ్యా 13:33). వారు అందించిన సమాచారం వారిలో ఆత్మవిశ్వాసం లోపించిందని, అది వారిని నిస్సహాయంగా, శక్తిహీనులుగా భావించేలా చేసింది.

వేగు చూడడానికి వెళ్ళిన వారు తిరిగి వచ్చినప్పుడు, పాలెంలో ఉన్న ఇశ్రాయేలీయులకు శుభవార్త తీసుకురాలేదు. బదులుగా, వారు రాబోయే సవాళ్లు మరియు ఇబ్బందులపై దృష్టి పెట్టారు. వారు కోట నగరులు గురించి. వాటి నివాసుల గురించి మాట్లాడుతుండగా వారిలో భయం, అనుమానం కనిపించాయి.

వారి అవిశ్వాసం కారణంగా, ఇశ్రాయేలీయులు వాగ్దానం దేశంలో ప్రవేశించడానికి 40 సంవత్సరాలు పట్టింది. ఇదంతా ఆత్మవిశ్వాసం లేకపోవడం లేక దేవునియందు నమ్మకం లేకపోవడమే. ఆత్మవిశ్వాసం లేకపోతే, అది మన జీవితంలోని ప్రతి అంశంలోకి ప్రవేశించి, మనం ఓడిపోయినట్లు మరియు అభద్రతా భావాన్ని కలిగిస్తుంది. అదనంగా, ఇది మన ఎదుగుదలకు, సామర్థ్యానికి, జీవితంలో ఆనందానికి ఆటంకం కలిగిస్తుంది. దురదృష్టవశాత్తు, చాలా మంది విశ్వాస విద్యార్థులు కూడా ఆత్మవిశ్వాసం లేనివారుగా ఉన్నారు.

## బైబిలు దృక్కోణం

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకునే విషయానికి వస్తే, ప్రజలు తరచుగా ధ్యానం మరియు వివిధ పద్ధతుల వైపు మొగ్గ చూపుతారు. అయితే, బైబిలు దృక్కోణం నుండి చూస్తే, ఆత్మవిశ్వాసం కోసం మనం మనమీద మాత్రమే ఆధారపడలేము. మనలో మంచి ఏదీ ఉండదని, మనం దేవునిలో జీవిస్తామని, కదులుతామని మరియు దేవునిలో మన ఉనికిని కలిగి ఉన్నామని బైబిలు చెబుతుంది (రోమా 7:18, అపొ.కా 17:28). ఆయన లేకుండా మనం ఏమీ చేయలేము (యోహా 15:5).

## ఆత్మవిశ్వాస లోపాన్ని జయించడం

అయితే, ఆత్మవిశ్వాసం లోపాన్ని మనం ఎలా జయించవచ్చు? మూడు ప్రాముఖ్యమైన విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి:

### 1.దేవునితో సంబంధం కలిగియుండడం

మొదటిగా, మనం దేవునితో సంబంధం కలిగి ఉన్నామని మరియు దేవునిపై ఆధారపడి ఉన్నామని గుర్తించాలి. దేవుడు మనకు బలాన్ని, మార్గదర్శకత్వాన్ని ఇస్తాడు. మనకు దేవుడు అవసరమని గ్రహించం ద్వారా, మనం కోరుకునే ఆత్మవిశ్వాసాన్ని పొందవచ్చు.

### 2.దేవునిలో మన గుర్తింపును అర్థం చేసుకోవడం

రెండవది, దేవునిలో మన గుర్తింపును అర్థం చేసుకోవడం ముఖ్యం. మనం ఆయన స్వరూపంలో సృష్టించబడ్డాం. ఆయనచే ఎన్నుకోబడి, పిలువ బడ్డాం. పాపం నుండి విమోచింపబడి ఆయన పిల్లలమైనాం. దేవుని దృష్టిలో మనమెవరో తెలుసుకోవడం మనకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

### 3. మన దేవుని ప్రణాళికలను అర్థం చేసుకోవడం

చివరగా, దేవుని ప్రణాళికలను అర్థం చేసుకోవాలి. తనను ప్రేమించే వారి కోసం అద్భుతమైన వస్తువులను సిద్ధం చేశాడు (2 కొరింథీ 2:9). మన జీవితాల కోసం దేవుని ప్రణాళిక, చిత్తాన్ని విశ్వసించినప్పుడు, ఆయనను అనుసరించే విశ్వాసాన్ని పొందుతాం. ఫిలిప్పీ 4:13 ప్రకారం, "నన్ను బలపరువాని యందు నేను సమస్తమును చేయగలను' అని నమ్మితే మన ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది.

### ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం ఎలా?

ఒక క్రైస్తవ విద్యార్థిగా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి కొంత సమయం పట్టినా, కృషి అవసరమనా, విశ్వాసంతో దాన్ని చేయగలరు! క్రీస్తులో మీ గుర్తింపును ఎరిగి, వాస్తవిక లక్ష్యాలను నిర్దేశించుకోని సాధన చేయడం మరియు ఇతరుల సహాయం తీసుకోవడం ద్వారా, మీరు క్రైస్తవ విదార్థిగా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు, విజయ తీరాలను చేరుకోవచ్చు.

### బైబిలు నుండి ఉదాహరణలు

ఆత్మవిశ్వాసం కలిగియుండడానికి కొన్ని బైబిల్ ఉదాహరణలను చూద్దాం:

**మోషే:** ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి నడిపించడానికి దేవుడు మోషేను ఎన్నుకున్నప్పుడు తను సిద్ధంగా లేడు. కానీ దేవుడు అతనికి ధైర్యాన్నిచ్చాడు మరియు సహాయం చేసాడు. మోషే దేవుని నడిపింపును అనుసరించడం ద్వారా ధైర్యం పొందాడు.

**దావీదు:** దావీదు ఆజానుభావుడైన గొల్యాతును ఎదుర్కొన్నప్పుడు, దేవుని శక్తిని విశ్వసించాడు. ఇతరులు భయపడినప్పటికీ, దావీదు దేవుని నమ్మి ఆత్మవిశ్వాసంతో గొల్యాతును ఓడించాడు.

**ఎస్తేరు:** తన ప్రజలకు సహాయం చేయడానికి రాజుతో మాట్లాడడానికి మొదట భయపడింది కానీ ప్రార్థన ద్వారా ఆమె ఆత్మవిశ్వాసాన్ని కలిగి ధైర్యంతో యూదులను కాపాడింది.

**పౌలు:** దేవుని కృప గురించి మరింత అర్థం చేసుకున్న కొద్ది ఆయనలో ఆత్మవిశ్వాసం పెరిగి ంది.

**పేతురు:** పరిశుద్ధాత్మ శక్తి ద్వారా ఆయన మరింత ఆత్మవిశ్వాసం పొందాడు.

### ముగింపు

మనం క్రీస్తు ద్వారా దేవుని విశ్వసించినప్పుడు, మన ఆత్మవిశ్వాసం మన స్వంత సామర్థ్యాలు మరి యు బలాలపై మాత్రమే ఆధారనడి ఉండదని మనం గ్రహిస్తాం. మనం పరిమితమైన వారం కానీ దేవుడు మనతో ఉన్నప్పుడు, మనం ఆయన శక్తిని, నడిపింపును పొందగలం.

నమ్మశక్యం కాని నిజం ఏమిటంటే, క్రీస్తును మృతులలో నుండి లేపిన అదే శక్తి విశ్వాసుల మైన మనకు అందుబాటులో ఉంది. ఈ శక్తి మానవ పరిమితులను మరియు అసాధ్యమని మనం భావించే పరిమితుతను అధిగమిస్తుంది. ఇది జీవితాలను మార్చగల, అడ్డంకులను అధిగమించి, అద్భుత విజయాలను తీసుకురాగల శక్తి. సందేహం లేదా అనిశ్చితి ఉన్న సమయాల్లో, ఈ లోతైన సత్యాన్ని గుర్తుంచుకోవడం ముఖ్యం. మనం ఒంటరివారం కామని, మనం విజయం సాధించాలని కోరుకునే ప్రేమగల దేవుడు మనకు ఉన్నాడని ఎరిగితే రెట్టింపు ఆత్మవిశ్వాసంతో ముందుకు అడుగులు వేయగలం.

**– సాధు అన్వేష్,**

వీరు సైదాబాద్ జోన్‌లో సీనియర్ అడ్వైజర్‌గా ఉంటున్నారు



# సెసిల్ ఎర్లే టిండేల్ బిస్కో

## (1863-1949)

**మోసపూరితమైన సిద్ధాంతాలు మరియు వివక్షతో నాశనమైన సమాజంలో పాఠశాల విద్య ద్వారా ప్రధాన మార్పును సృష్టించిన యోధుడు**

సెసిల్ ఎర్లే టిండేల్ బిస్కో ఒక బ్రిటిష్ మిషనరీ మరియు విద్యావేత్త. కాశ్మీర్‌కు ఆధునిక విద్యను అందించి వారికి సామాజిక స్పృహను తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించారు. మోస పూరితమైన సిద్ధాంతాలు మరియు వివక్షతో నాశనమైన సమాజంలో పాఠశాల విద్య ద్వారా ప్రధాన మార్పును సృష్టించారు. అనేక విమర్శల ను ఎదుర్కొన్న అత్యంత గౌరవనీయమైన పాఠశాల ఉపాధ్యాయుడు, కాశ్మీర్ పోరాట యోధుడు టిండేల్ బిస్కో.

హైందవ బ్రాహ్మణులకు విద్యా బోధన మరియు క్రీడలలో ప్రోత్సాహాన్ని ఇచ్చిన మొదటి వ్యక్తి ఆయనే. ఆ దినాలలో కాశ్మీరులో వితంతు వివాహాలను జరిపించాడు. క్రైస్తవ మత ప్రచారానికి తగువిధంగా ప్రయత్నించలేదని ఆయనకు చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్ మద్దతును ఇవ్వనప్పటికీ కాశ్మీర్ ప్రజల సామజిక చైతన్యం కోసం కృషి చేశాడు టిండేల్ బిస్కో.

### బాల్యము మరియు విద్యాభ్యాసము

బిస్కో ఇంగ్లాండులోని ఆక్స్‌ఫర్డ్ సమీపంలోని హోల్టన్‌లో ఒక భూస్వామ్య కుటుంబంలో, విలియం ఎర్లే బిస్కో మరియు అతని భార్య ఎలిజబెత్ కేరీ సాండేమాన్‌లకు జన్మించాడు. అతను బ్రాడ్ ఫీల్డ్ కళాశాలలో, తరువాత కేంబ్రిడ్జ్‌లోని జీసస్ కళాశాలలో విద్యనభ్యసించాడు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో అతడు 1884 బోట్

రేస్‌లో గెలిచాడు. 1885లో హెన్లీ రాయల్ రెగట్టాలో జరిగిన గ్రాండ్ ఛాలెంజ్ కప్‌లో విజేతగా నిలిచిన జీసస్ కాలేజ్ బృందంలో కూడా ఉన్నాడు. బీఏ పట్టా పొందిన తర్వాత చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్లో పాస్టర్‌గా నియమించబడి లండన్ లోని ఈస్ట్ ఎండ్‌లో కొంతకాలం పనిచేసిన తరువాత, 1890లో చర్చ్ మిషనరీ సొసైటీ ద్వారా టిండేల్ బిస్కో కాశ్మీర్‌లోని ఒక మిషనరీ పాఠశాలకు పంపబడ్డాడు. టిండేల్ బిస్కో 1891 నవంబరు



2న రెవరెండ్ రిచర్డ్ బి. బర్గెస్ కుమార్తె బ్లాంచ్ వయొలెట్ బర్గెస్‌ను వివాహం చేసుకున్నాడు. వీరికి నలుగురు సంతానం.

### కాశ్మీరుకు ప్రయాణం

కాశ్మీర్ పర్యటనకు ముందు బిస్కో లండన్‌లోని నిరుపేద ప్రాంతాల్లో క్యూరేటర్‌గా పనిచేశాడు. 1890 డిసెంబరులో, అమృత్సర్ నుండి రావల్పిండికి బయలుదేరి చివరికి సుందర ప్రాంతమైన కాశ్మీరుకు చేరుకున్నాడు. ఆ సమయంలో, జేమ్స్ హింటన్ నోలెస్ అప్పటికే 1883లో బాలుర కోసం ఒక పాఠశాలను స్థాపించాడు. ఇందులో 60 మంది విద్యార్థులు ఉండేవారు.

మొదట్లో బిస్కో తనకు పనికి తగిన సన్నద్ధత లేదని భావించాడు. పాండిత్యం మరియు విదేశీ భాషలలో ప్రావీణ్యం లేదు. అయితే నదులు, సరస్సులు నిండిన నగరంలో బోటింగ్ చేయాలనే ఆయన కోరిక సాంస్కృతిక అడ్డంకిగా మారింది. కాశ్మీరీ ఆచారాల ప్రకారం, దిగువ తరగతి ముస్లిం పడవదారులు మాత్రమే ఈ పనిలో నిమగ్నమయ్యేవారు. విద్యా వంతులు మరియు పండిట్లు దూరంగా ఉండేవారు. ఈ నియమాన్ని సవాలు చేయడానికి, రోయింగ్ మరియు స్విమ్మింగ్ నేర్చుకోవడానికి ఇష్టపడే యువ ఉపాధ్యాయుల సమూహాన్ని సమీకరించడం ద్వారా బిస్కో ఒక ఉదాహరణగా ఉండటానికి ప్రయత్నించాడు. అతని ప్రయత్నం విజయవంతమైంది, మరుసటి వేసవిలో, వారు మిషనరీ సిబ్బందికి మరియు ఆంగ్ల సందర్శకులకు వ్యతిరేకంగా రెగట్టాలలో పోటీ పడ్డారు.

### సామాజిక నిబంధనలకు సవాలు

1891 నాటికి, బిస్కో గ్రామీణ ప్రాంతాలలోకి ప్రవేశించడానికి, భూమిని అంచనా వేయడానికి మరియు రైతుల అభ్యర్థనలను పరిష్కరించడానికి గణనీయమైన సమయాన్ని కేటాయించాడు. అదనంగా, అతను కాశ్మీరీ బాలురకు ఫుట్ బాల్‌ను పరిచయం చేశాడు, అయినప్పటికీ తోలును మలినతతో ముడిపెట్టే మత విశ్వాసాల కారణంగా పండిట్ విద్యార్థులలో కొంత ప్రతిఘటన తలెత్తింది.

మార్చి 1892లో, నోలెస్ శ్రీనగర్ నుండి బయలుదేరాడు, బిస్కో నాలుగు పాఠశాలలకు పూర్తి బాధ్యత వహించాడు: ఫతే కడల్‌లోని సెంట్రల్ స్కూల్, ఇస్లామాబాద్‌లోని హైస్కూల్ మరియు శ్రీనగర్‌లోని హబ్బాకదల్, రైనావారి వద్ద రెండు జూనియర్ పాఠశాలలు. నోలెస్ నిష్క్రమణతో, బిస్కో విద్యార్థుల చుట్టూ ఉన్న బాధల గురించి అవగాహన పెంచడం మరియు సామాజిక సేవలో వారిని నిమగ్నం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇది స్థాపించబడిన సంప్రదాయాలకు విరుద్ధమైన చర్య, ఎందుకంటే

బ్రాహ్మణులు సాంప్రదాయకంగా శారీరక శ్రమకు దూరంగా ఉన్నారు.

1892 నాటి గ్రేట్ కలరా అంటువ్యాధి సమయంలో మిషన్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రశంసనీయమైనవి మరియు ఆరుగురు బాలురు కూడా రోగులను చూసుకోవడంలో సహాయపడటానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చారు, దీని ఫలితంగా ఒకరు మరణించారు.

## వరద సహాయం మరియు నిస్వార్థ సేవ

1893లో సంభవించిన వినాశకరమైన వరదల సమయంలో, మిషన్ స్కూల్ బాలురు పైకప్పుల పై చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి పాఠశాల పడవలను ఉపయోగించాలని అభ్యర్థించారు, ఇది వారి ధైర్యానికి మరియు నిస్వార్థతకు నిదర్శనం. 1895లో బాల్టిస్థాన్, లడఖ్ దండయాత్రలు కూడా జరిగాయి. "కోచింగ్ ఇన్ కాశ్మీర్" అనే శీర్షికతో బిస్కో రాసిన లాగ్ బోటింగ్ థీమ్‌ను కొనసాగించాడు. విద్యార్థుల సంఖ్య 500 దాటడంతో పాఠశాలలు అభివృద్ధి చెందాయి.

ఏదేమైనా, బ్రిటిష్ అధికారుల ఆమోదం కంటే ముఖ్యమైనది బిస్కో మరియు మహారాజా ప్రతాప్ సింగ్ మధ్య స్నేహపూర్వక సంబంధం. వారు తరచుగా ప్రైవేట్ సమావేశాలు నిర్వహించేవారు, మతం మరియు అనేక ఇతర అంశాలపై చర్చలు జరిపేవారు.

బిస్కో సిఎంఎస్ మరియు కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వంలోని కొంతమంది సభ్యుల నుండి వ్యతిరేకత ఉన్నప్పటికీ తన ప్రత్యేకమైన మిషనరీ పనిని కొనసాగించాడు. 1900 సంవత్సరం మిషన్ స్కూల్స్ వులార్ సరస్సు వద్ద క్యాంపింగ్ మరియు పిర్ పంజల్ పర్వతాలలో పర్వతారోహణ వంటి వారి సంప్రదాయ కార్యకలాపాలను స్వీకరించడంతో ప్రారంభమైంది.

హిందూ బాలురు మెటల్ వర్క్ మరియు వడ్రంగంలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహించడానికి బిస్కో యొక్క బంధువు అగస్టస్ టిండేల్ మార్గ దర్శకత్వంలో ఒక సాంకేతిక విభాగాన్ని స్థాపించారు. ప్రధాన కలరా అంటువ్యాధికి నాలుగు సంవత్సరాల ముందు, బిస్కో పాఠశాల నినాదం, 'ఇన్ ఆల్ థింగ్స్ బీ మెన్' ను రూపొందించాడు. బాలురు ఆర్థిక రంగంలో మెరుగ్గా రాణిస్తారని ఆయన విశ్వసించారు. అయినప్పటికీ, బిస్కో ప్రాథమిక దృష్టి సంపద లేదా విశ్వవిద్యాలయ పరీక్షల పై కాకుండా ప్రతి బాలుడి వ్యక్తిత్వ వికాసంపై ఉండాలని నొక్కి చెప్పాడు.

## మహిళా విద్య కోసం పోరాటం

1905 మార్చిలో భారతదేశానికి ప్రయాణిస్తున్నప్పుడు బిస్కోతో పాటు కాశ్మీర్‌లో మిషన్ కోసం రిక్రూట్ అయిన డాక్టర్ కేట్ నోలెస్ కూడా ఉన్నారు. మెడికల్ మిషనరీ కావాలనే ఆశయం ఉన్నప్పటికీ తరువాత అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆ మిషన్‌లోని సీనియర్ పురుషులు ఒక శక్తివంతమైన మరియు సమర్థురాలైన మహిళ పట్ల పక్షపాతంతో వ్యవహరించారు. ఏదేమైనా, బిస్కో ఆమె పట్ల సానుభూతి చూపించాడు మరియు కార్యాచరణ పట్ల ఆమె అంకితభావాన్ని గుర్తించాడు.

1907 చివరలో, శ్రీనగర్‌లో మహిళల కోసం ఒక చిన్న డిస్పెన్సరీని స్థాపించడానికి హబ్బా కడల్‌లోని బ్రాంచ్ పాఠశాలలో ఒక గదిని ఆమెకు ఇచ్చాడు. డాక్టర్ నోలెస్ తన పని ద్వారా, మహిళలు నివసించే భయంకరమైన పరిస్థితులను, ముఖ్యంగా బాల్య వివాహం మరియు వైధవ్యం, వితంతు పునర్వివాహం పై నిషేధం యొక్క హానికరమైన ప్రభావాలను కనుగొన్నారు. మహిళల పట్ల పాఠశాలల్లోని అబ్బాయిల వైఖరులను మార్చడానికి మరియు వితంతువులను పునర్వివాహానికి అనుమతించే సంస్కరణల కోసం పోరాడటానికి పోరాటం ప్రారంభమైంది. కాశ్మీర్‌లో వితంతు పునర్వివాహం ఉద్యమం ఫలించడానికి 1928 వరకు పట్టింది.

బిస్కో మరియు నోలెస్ ఇద్దరూ నగరంలో బాలికల పాఠశాల యొక్క తక్షణ అవసరాన్ని

గుర్తించారు. ఇంగ్లాండులో తన బోధనా అనుభవాన్ని ఆసరాగా చేసుకుని నోలెస్ పాఠశాలను స్థాపించడానికి సిద్ధపడింది. బిస్కో తన కొంతమంది సిబ్బందితో కలిసి హబ్బా కడల్ వద్ద పాఠశాల భవనాలను ఒక మిశ్రమ పాఠశాలను ప్రారంభించడానికి సహకరించాడు. గతంలో డిస్పెన్సరీ నిర్వహించిన భవనాల్లోనే 1907 నవంబరులో బాలికల పాఠశాల ప్రారంభమైంది.

1907 నుండి 1912 వరకు నోలెస్ పని నుండి బాలికలకు విద్యను అందించాలనే ఆలోచన బిస్కోకు ఆసక్తి కలిగించింది, కాని 1920ల మధ్యలో బాలికల పాఠశాలను పర్యవేక్షించే మురియల్ మల్లిన్సన్ రాక మరియు 1927లో ఇద్దరు హిందూ వితంతువుల విజయవంతమైన పునర్వివాహంతో ఇది నిజంగా ఫలించింది. అదనంగా, అదే సంవత్సరంలో, బిస్కోకు 64 ఏళ్లు వచ్చినప్పుడు, అతని కుమారుడు ఎరిక్ అతనితో చేరాడు. అనధికారికంగా అయినప్పటికీ ప్రిన్సిపాల్‌గా సమర్థవంతంగా ఆయన తన సేవలను అందించాడు.

**ముగింపు**

టిండేల్ బిస్కో 1,800 మంది విద్యార్థులతో ఆరు పాఠశాలలను స్థాపించాడు. 1912లో కైసర్–ఇ–హింద్ మెడల్, 1929లో అదనపు బార్ అందు కున్నాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, అతను అప్పటి దక్షిణ రోడేషియా అని పిలువబడే ప్రాంతానికి వెళ్ళి అక్కడ 1949 ఆగస్టు 1న మరణించాడు. తనతో 56 సంవత్సరాల వైవాహిక జీవితాన్ని పంచుకున్న తన భార్య పక్కన సాలిస్బరీ కేథడ్రల్ సమీపంలోని శ్మశానవాటికలో సమాధి చేయబడ్డాడు. అతని పాత స్నేహితుడైన సర్ హెన్రీ హాలండ్ నివాళిగా ఈ మాటలు వ్రాశాడు: “అతను తనకు తానుగా ఎదిగిన చైతన్యవంతమైన నాయకుడు. గొప్ప హాస్య చతురత కలిగిన గొప్ప క్రమశిక్షణాపరుడు. అతని ఉల్లాసమైన నవ్వును ఎవరు మరచిపోగలరు? అతడు అద్భుతమైన నైతిక ధైర్యము మరియు చాలా లోతైన ఆప్యాయత కలిగిన వ్యక్తి. అతను ఒక గుర్తింపు లేని యోధుడు”.

విశ్రాంత ఉపాధ్యాయుడు సంసార్ చంద్‌కు రాసిన ఉత్తరాల్లో బిస్కో ఇలా రాశాడు: “నా శరీరం ఆఫ్రికాలో ఉంది, కానీ నా ఆత్మ కాశ్మీర్‌లో ఉంది.”

అతను మరణించిన మూడు సంవత్సరాల తరువాత, బిస్కో ఆత్మకథ, “టిండేల్–బిస్కో ఆఫ్ కాశ్మీర్: యాన్ ఆటోబయోగ్రఫీ” పేరుతో, లండన్‌లోని సీలే సర్వీస్‌చే ప్రచురించబడింది. కాశ్మీర్లో జన్మించిన జీవశాస్త్రవేత్త మరియు సెసిల్ టిండేల్–బిస్కో మనవడు హ్యూ టిండేల్–బిస్కో




కాశ్మీరీ విద్యపై తన తాతగారి యొక్క ప్రభావాన్ని “ది మిషనరీ అండ్ ది మహారాజాస్” అనే పుస్తకంలో విపులంగా వివరించాడు. నేటి విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందించి వారిని నవ సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దే గురుతర భాధ్యతను ప్రతి క్రైస్తవ గురువు కలిగి వుండాలని ఆశిస్తున్నాను.

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనురుల నుండి సేకరించబడినది)**

– **రూత్ వినయ్,** ప్రగతినగర్, హైదరాబాద్





# Open Home

Just turning 68 years old, the UESI Organization was started in a small open home at Prof. Enoch's house in Madras. Since then, many families have opened their homes and done their small ounce to shape our UESI, which is what it is today, spread across the breadth and height of India as well as in many countries across the globe. It is very important to know about Open Home, which is part and parcel of UESI growth and has been present since the start of the ministry.

### 1. What does open home mean?

An open home is basically a Christian home where the love of Christ rules. It is a place for care, help, counseling, learning, an informal way of teaching Biblical values, and much more. This open home concept is very popular in UESI circles. Not only the guests but also the hosts get energized by these open homes. As Mr. PC Varghese shared about Prof. Enoch's home, "The evening prayer meetings at the residence of Prof. Enoch were the powerhouses behind the ministry. There was a very special sense of the Lord's presence and a great degree of love and harmony among all who participated in that fellowship. Among the 10 aims of NEGF, the 6th aim talks about Christian home and helps the graduates establish Christian homes. The aim inherits the concept of UESI, Open Home. Most of the passing of the vision and shaping into God's image of the future leaders happened in these open homes. They played a key role



Each house was a powerhouse for spreading the gospel and a hub for fellowship, and everyone shared whatever they had with their fellow believers.

in raising the great personalities of God over the past seven decades.

## 2. Why is it so important to have open homes?

We see very different situations around us today. Technology is making tremendous changes that nobody predicted. Now everything is in your palm; students have their world in their mobiles, and physically they may be with us, but they can easily get lost in their private world with a click. At the same time, other attractions like alcohol, drugs, pornography, etc. are very common these days, and campuses became their center point, and most of the youth got addicted to these different avocations. Though they wanted to come out of it, they couldn't find a way out. Parents are looking for counseling centers to get their children back. In the midst of these challenges, even our students are at the very edge or prone to being blown away by these temptations. Personal care and counseling are in dire need in the student community. Unless our students are given proper care, guidance, and protection, Satan will easily grab them and drag them into this lost world. Students need personal care, counseling, etc., and our open homes are the best places for it.

## 3. What does the Bible say about open homes?

There are several families mentioned in the Holy Bible and their contributions as open homes in building God's kingdom. Homes were like mini-churches in the early days of Christianity. Believers used to meet every day at home, and they were like fellowship boosters. Acts 2.46: And they, continuing daily with one accord in the temple and breaking bread from house to house, did eat their meat with gladness and singleness of heart. [KJV] Each house was a powerhouse for spreading the gospel and a hub for fellowship, and everyone shared whatever they had with their fellow believers. These open homes played a crucial role in early church growth as well as in our UESI ministry. Similarly, there are a few open homes from the Old Testament where their possessions, poverty, or hardships didn't hinder them from opening their house for God's ministry.

### (i) Abraham (Genesis 18:1–10)

He ran, bowed, and prayed. He respected them by calling them my Lord. He wanted them to relax, take rest, and be comforted. He hastened to provide them with good food; he stood by them as they ate; and in the

end, he got a promise from the Lord.

**(ii) The poor widow at Zarephath (I Kings 17:8–24)**

She had faith in the Lord and trusted the words of Elijah. Not worried about the food for her son, she made up her mind to sacrifice, offered him simple food, and received a blessing.

**(iii) The rich woman at Shunem (2 Kings 4:8–17)**

